## 22వ వారము - సభ్యుల విభాగము

## నామామృతం

ఈ ప్రపంచమును సరియైన మార్గములో పెట్టుటకు పవిత్రమైన మందు పవిత్ర నామములను జపించడం : మాయ యొక్క ఈ పనిని "దురాశ్రయ" అని అందురు. అనగా తప్పు లేదా చెడ్డ ఆశ్రయము అని అర్థము. ఒకరి నమ్మకాన్ని దురాశ్రయ యందు ఉంచిన యెడల వారు ఎదురు చూపుకు వ్యతిరేకంగా ఎదురు చూసే వారిగా మారిపోవుదురు. వారి భౌతికమైన ప్రయత్నములు అన్నీ కోణముల నుండి మోసగింప బడుతున్నా సరే ఈ భౌతిక ప్రపంచములో ప్రతీ ఒక్కరూ సుఖంగా ఉండడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. వారి అజ్ఞానము వల్ల వారి తప్పులను వారు అవగాహన చేసుకోలేరు. భౌతిక ప్రపంచము నందు జపించుటకు జరుపు పోరాటం ఈ విధంగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో కృష్ణ చైతన్యమును గ్రహించి ఆనందంగా ఉండమని వారికి సలహా ఇస్తే వారు ఆ ఉపదేశాన్ని అంగీకరించరు.

అసలైన ఈ అజ్ఞానమును తొలగించుటకోసం ప్రపంచం నలుమూలలా కృష్ణ చైతన్యోద్యమము వ్యాపింపజేయబడుతున్నది. సాధారణముగా ప్రజలు గ్రుడ్డి నాయకులచే తప్పదోవ పడుతున్నారు. కృష్ణ చైతన్యవంతులు కాకపోవడం వల్ల మానవ సంఘనాయకులైన రాజకీయవేత్తలు, తత్వ వేత్తలు మరియు శాస్త్రవేత్తలు గ్రుడ్డివారు. వారి యొక్క నాస్తకత్వపు జీవన విధానము వలన నిజమైన జ్ఞానము లోపించడం వలన భగవద్గీత ప్రకారము వారు పాపభూయిష్టమైన మూర్ఖులు మరియు మనుష్యులలో అధములు.

*న మాం దుష్కృతినో మూడాః ప్రపద్యంతే నరాధమా*
*మాయయాపహృత జ్ఞానా ఆసురం* భావ *మాశ్రితాః*

"చెడ్డ పనులు చేయువారును, మూఢులను, మానవాధములును, మాయచే అపహరింపబడిన గలవారును, రాక్షసులకు సంబంధించిన నాస్తిక స్వభావముతో కూడిన వారును, నన్ను శరణు పొందజాలరు."

అటువంటి ప్రజలు కృష్ణుడిని ఎన్నటికీ శరణాగతులు కారు, మరియు కృష్ణుని శరణు పొందాలనుకునే వారి కోరికకు వ్యతిరేకముగా ప్రయత్నించెదరు. అటువంటి నాస్తికులు సంఘమునకు నాయకులుగా మారిన మొత్తం వాతావరణం అజ్ఞానముతో ప్రేరేపింప బడుతుంది. అటువంటి పరిస్థితులలో కామెర్ల వ్యాధితో బాధ పడుతున్న వ్యక్తి పంచదార పలుకులు రుచిని ఏవిధంగా ఆస్వాదించలేరో అదేవిధంగా ప్రజలు కృష్ణచైతన్యోద్యమమును అంగీకరించుటకు ఉత్సాహమును చూపించరు. ఏమైనప్పటికీ కామెర్ల వ్యాధికి పంచదార పలుకులు విశిష్టమైన మందని గ్రహించాలి. అదే విధంగా మానవుల యొక్క ఇటువంటి గడబిడ స్థితిలో ప్రపంచమును సరియైన దారిలో పెట్టుటకు మందు కృష్ణచైతన్యము, "హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే / హరే రామ హరే రామ రామ రామ హరే హరే" అను పవిత్ర నామములను జపించడం ఒక్కటే.

***ఉపదేశామృతము శ్లోకము 7***

## చర్చ - విషయ విభాగము

## ఆధ్యాత్మిక విద్య

*పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం*
*ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే*

"పవిత్రులైన భక్తులను రక్షించుటకొరకును, దుష్టులను శిక్షించుట కొరకును, ధర్మ సిద్ధాంతములను పునఃప్రతిష్టించుట కొరకును, ప్రతి యుగమునందును నేనే స్వయంగా నవతరించుచుందును."

భగవద్గీతననుసరించి "సాధువ"నగా కృష్ణ చైతన్యముతో గూడిన పవిత్ర వ్యక్తియని అర్థము. ఒకానొక వ్యక్తి ధర్మహీనుడుగ కంపించవచ్చును. కాని కృష్ణ చైతన్యమునకు సంబంధించిన లక్షణములు పూర్తిగ నున్నచో అతనిని సాధువుగ గ్రహింపవలెను. "దుష్కృతుల"నగా కృష్ణ చైతన్యమును లెక్క చేయనివారు. అట్టి దుష్టులు లౌకిక విద్యాలంకృతులైనను, మూఢులుగను, నీచమానవులుగను వర్ణింపబడుదురు. నూటికి నూరుపాళ్ళు కృష్ణ చైతన్యము నందున్నవాడు విద్యావంతుడుగను నాగరికుడుగను కాకపోయినను సాధువుగ పరిగణింపబడును. రావణుడు, కంసుడు మొదలగు రాక్షసులను సంహరించుటకు అవతరించినట్లుగా, నాస్తికులకు సంబంధించినంత వరకు వారిని సంహరించుటకు సాక్షాత్తు భగవంతుని అవతరింపవలసిన అవసరము లేదు. అట్టి రాక్షసుల వంటి నాస్తికులను నిర్మూలించుటకు సమర్థులయిన భగవత్శక్తి నిధులనేకులు కలరు. కాని ఎల్లప్పడు రాక్షసులచే పీడింపబడు విశుద్ధభక్తులను అనునయించుటకై భగవంతుడు స్వయముగా నవతరించును. రాక్షసుడు, భక్తుడైనవాడు తనకు సన్నిహిత బంధువయినను, అతనిని పీడించును. హిరణ్యకశివుడు తన కుమారుడయిన ప్రహ్లాదుని బాధించి యుండెను. అట్లె కృష్ణుని జనని అయిన దేవకి తనకు సోదరు అయినను, కంసుడామెను, ఆమె భర్తయైన వసుదేవుని బాధించి యుండెను. శ్రీకృష్ణుడు వారికి పుట్టబోవుననుటయే అందుకు కారణము. అందుచే కంసుని సంహరించుట కంటె, ముఖ్యముగ దేవకిని రక్షించుటకే శ్రీ కృష్ణుడవతరించెను. కాని రెండు కార్యములను ఏకకాలమున జరిగెను. భగవంతుడు వివిధ రూపములలో నవతరించుచుండునని ఇచ్చట చెప్పబడినది.

కృష్ణ దాస కవిరాజు రచించిన "చైతన్య చరితామృతము" నందలి క్రింది పద్యములు (మధ్య లీల, 20:263, 264) అవతార రహస్యములను సంగ్రహించుచున్నవి:

*సృష్టి హేతు జెయ మూర్తి ప్రపంచే అవతారే*
*సె ఇ ఈశ్వర మూర్తి "అవతార" నామ ధరే*
*మాయాతీత పరవ్యోమే సబార్ అగస్థాన్*
*విశ్వే అవతరి ధరే "అవతార" నాం*

"భగవంతుడు భగవత్సామ్రాజ్యము నుండి లోకమున అవతరించుచుండును. అట్లు అవతరించు దేవాదిదేవుని ప్రత్యేక రూపమే అవతారమనబడును. అట్టి అవతారములు

భగవద్రాజ్యములయిన ఆధ్యాత్మిక ప్రపంచములోనే ఉండును. లౌకిక సృష్టోనికి దిగునపుడు వానికి అవతారమును పేరు కల్గును."

పురుషావతారములు, గుణావతారములు, లీలావతారములు, శక్త్యావేశావతారములు, మనువంతరావతారములు, మున్నగు వివిధములయిన అవతారములు విశ్వమందంతటను నియమము ప్రకారము వ్యక్తములగుచుండును. అది పురుషుడైన కృష్ణ భగవానుడు సర్వావతారములకును మూలము. కృష్ణ భగవానుడు తన మూలబృందావన లీలలను చూచుటకు త్వరపడుచుండు విశుద్ధ భక్తులను శాంతింపజేయుట అను ప్రత్యేక ప్రయోజనమునకై అవతరించును. అందుచే విశుద్ధ భక్తులను శాంతింపజేయుట అను ప్రత్యేక ప్రయోజనమునకై కృష్ణావతారము యొక్క ప్రధాన ప్రయోజనము.

ప్రతీ యుగమునందును తానవతవరించుచుందునని భగవంతుడు చెప్పచున్నాడు. దీనివలన కలియుగమునందుకూడ అవతరించునని తెలియచున్నది. శ్రీ మద్భాగవతమున చెప్పబడినట్లు కలియుగమునందలి అతని యవతారము చైతన్య మహాప్రభువు. అతని సంకీర్తనోద్యమము (సామూహిక సంకీర్తనము) ద్వారా కృష్ణపూజను ప్రచారము చేసి భారతదేశమునందంతటను కృష్ణ చైతన్యము వ్యాప్తికి దెచ్చెను. ఈ సంకీర్తనోద్యమము పట్టణము నుండి పట్టణమునకను, గ్రామము నుండి గ్రామమునకును, ప్రపంచమునందంతటను ప్రసరించునని అతడు సూచించియుండెను. ఉపనిషత్తులు, మహాప్రభారతము, భాగవతము మున్నగు స్వయం వక్తములయిన శాస్త్రము లందరి గుహ్య భాగములలో ప్రత్యక్షముగా గాక పరోక్షముగా, చైతన్య మహాప్రభువు దేవాదిదేవుడైన కృష్ణుని అవతారముగ వర్ణింపబడియున్నాడు. చైతన్య మహాప్రభువు యొక్క సంకీర్తనోద్యమము కృష్ణ భగవానుని భక్తులను మిక్కిలిగ నాకర్షించెను. భగవంతుని ఈ యవతారము దుష్టులను సంహరింపక వారిని తన నిర్వ్యాజమైన కరుణచే రక్షించుచుండును.

**కనుగొనండి :**

1. ఎందుకని కృష్ణుడు తన వివిధ అవతారములలో ఈ భౌతిక ప్రపంచమునందు కనిపించును?
2. వివిధ రకములైన అవతారములను పేర్కొనండి?

**అవగాహన :**

1. భగవానుడు ప్రధానంగా తన భక్తులను రక్షించుట కొరకే అవతరించునని ఎందుకు చెప్పబడింది? ఎందుకని ఆయన వారిని రక్షించవలసియున్నది? చరిత్ర నుండి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి?
2. చైతన్య మహాప్రబువు దేవుని యొక్క అవతారము ఎందుకు ప్రత్యేకమైనది? ఆయనది అవతారమని మనము ఎలా అంగీకరించగలము?

**అనువర్తనము :**

1. శ్రీ చైతన్య మహాప్రభువుని దేవదేవుడని అంగీకరిస్తారా? ఆయన మీద మీకు కలిగే భావనలను చర్చించండి?

## ప్రచారమే సర్వసారము

విశుద్ధ భక్తులు ప్రచారము చేసి బద్ధ జీవులను విముక్తులను చేయుదురు.

అన్ని రకములైన పాపపు ప్రతిచర్యలను నశింపజేయు శక్తిగల దానినిగా గంగా నదిని వేడుకొందురు. మరొక విధంగా చెప్పాలంటే ఎప్పుడైతే ఒక వ్యక్తి గంగా నదిలో స్నానము చేయునో అప్పుడు అతని అన్ని జన్మల యొక్క మలినములనుండి స్వేచ్ఛను పొందును. దేవదేవుని చరణ కమలముల నుండి ఉద్భవిస్తున్నది కనుక గంగా దేవి ఈ విధంగా పూజింపబడుతున్నది. అదే విధంగా దేవదేవుని చరణ కమలములను అంటి పెట్టుకొని ఉన్నవారు మరియు దేవదేవుని కీర్తనలను జపించుటలో లీనమైనవారు అన్ని రకముల భౌతిక మలినముల నుండి స్వేచ్ఛను పొందును. ఆ విధంగా అమిశ్రిత భక్తులు సాధారణ బద్ధ జీవులకు దయ చూపించగలవారు అగుదురు. చైతన్య దేవుని యొక్క భక్తులు ఒక్కొక్కరు ఒక్కొక్క విశ్వమును విముక్తి చేయగల శక్తివంతులని శ్రీల వృందావన దాస ఠాకూర పాడెను. మరొక విధంగా చెప్పాలంటే దేవుని యొక్క కీర్తనలను ప్రచారము చేసి బద్ధ జీవులను శుద్ధ్-సత్వ స్థితికి తీసుకొని రావడమే భక్తుని యొక్క పని.